క్లుప్తంగా

ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీత రాజారెడ్డికి సన్మానం



కేడీసీలో రాజారెడ్డిని సన్మానిస్తున్న అధ్యాపకులు

విద్యారణ్యపురి: రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈనెల 20న జరిగిన విద్యా దినోత్సవంలో హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి అందుకున్నారు. ఇటీవల కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ వచ్చింది. కాగా, అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ రాజారెడ్డిని కేడీసీలో పలువురు గురువారం సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలువాల సంజీవయ్య, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ వెంకన్న, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాంబాబు, అధ్యాపకులు నైనాదేవి, మాధవి, రమ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

విద్యారణ్యపురి: హనుమకొండలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో 316 పాఠశాలల ఉపాధ్యాయులకు గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఈఓ ఎండీ.అబ్దుల్‌హై మాట్లాడుతూ ట్యాబ్‌లను ఉపయోగించి ఉపాధ్యాయులు యూడైస్, ఎఫ్ఎల్ఎన్, మన ఊరు – మన బడి, మధ్యాహ్న భోజనం అమలు తీరు వంటి వివరాలను నమోదు చేయాలని, దీక్ష పోర్టల్‌లో కంటెంట్ చూడాలని అన్నారు. ట్యాబులు తీసుకున్న ఉపాధ్యాయులు స్కూల్ ఈ – మెయిల్ ఐడీతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్ఓ విజయ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సీసీఓలు, సీఆర్‌పీలు, సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలి



నిరసన తెలుపుతున్న స్థానికులు

ఖిలా వరంగల్: వరంగల్ 39వ డివిజన్ ఫోర్ట్ రోడ్డు విద్యానగర్ కాలనీ రోడ్డు నంబర్లు 1, 3లలోని ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక లోడ్ పడి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని వరంగల్ సామాజిక న్యాయవేదిక ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్‌కుమార్ అన్నారు. ఈమేరకు విద్యుత్ అధికారులు స్పందించి అదనపు లోడ్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీలోని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద స్థానికులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్ల నాటి ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించి, వినియోగానికి అనుగుణంగా నూతన ట్రాన్స్‌ఫార్మర్లను బిగించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప్పునూతుల కుమార్, స్వామి, లియాకత్ అలీ, వీణ, సమ్మక్క, సూరం లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత

కాజీపేట రూరల్: కాజీపేట ఫాతిమానగర్ సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో దాతలు ఫాదర్ జెరోమ్ స్నేహితుల బృందం సహకారంతో పలువురు పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, నోట్ పుస్తకాలను గురువారం అందజేశారు. జనగామ, హనుమకొండ జిల్లాలకు చెందిన ఐదుగురు విద్యార్థులకు చేయూత నందించినట్లు సొసైటీ కోఆర్డినేటర్ వై.భాస్కర్ రెడ్డి వివరించారు. వారిలో ఇద్దరు బాలికలను జనగామకు చెందిన అధికారులతో మాట్లాడి కస్తూరిబాయి హైస్కూల్‌లో 6వ తరగతిలో చేర్పించినట్లు పేర్కొన్నారు.

అలరించిన గాత్ర కచేరి



గాత్ర కచేరిలో పాల్గొన్న టీటీసీ విద్యార్థినులు

విద్యారణ్యపురి: హనుమకొండలోని ప్రభుత్వ బీఈడీ కళాశాలలో 45 రోజుపాటు ప్రత్యేక టీటీసీ విద్యార్థునులకు శిక్షణ కొనసాగింది. వారికి హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్ సంగీత టీచర్ వద్దిరాజు నివేదిత శిక్షణ ఇచ్చారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు హిందుస్తానీ కర్ణాటక గాత్ర కచేరిని బుధవారం రాత్రి నిర్వహించారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్, తదితరులు తిలకించారు. కార్యక్రమంలో దేవాదాయ, ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, డీపీఆర్ఓ లక్ష్మణ్‌కుమార్, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేయూలో అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావు, తదితరులు



ప్రత్యేక కౌన్సిల్ సమావేశానికి హాజరవుతున్న మేయర్ సుధారాణి, మహిళా కార్పొరేటర్లు



నివాళులర్పిస్తున్న టీఎస్ఎస్పీ బెటాలియన్ కమాండెంట్ సింధుశర్మ, పోలీసు అధికారులు



ఘనంగా అమరుల సంస్మరణ దినోత్సవం

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరుల సంస్మరణ దినోత్సవాన్ని నగరవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమరులకు నివాళులర్పించి, వారి త్యాగాలను గుర్తుచేసుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



హన్మకొండ: కొవ్వొత్తులతో ర్యాలీ తీస్తున్న ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



వడ్డేపల్లిలోని ప్రభుత్వ పింగళి మహిళా కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ చంద్రమౌళి



యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్ అయిలయ్య, అధ్యాపకులు

అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ

ఖిలా వరంగల్: అనేక మంది అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ సిద్ధించిందని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఖిలా వరంగల్ పడమరకోటలోని అమరవీరుల స్తూపానికి పలువురు గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండా ప్రకాశ్ మాట్లాడుతూ తొలి, మలి దశ పోరాట అమరుల త్యాగాలను నిరంతరం గుర్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ మహేందర్‌జీ, కార్పొరేటర్లు బైరబోయిన ఉమ, వేల్పుగొండ సువర్ణ, ముస్కమల్ల అరుణ, దిడ్డి కుమారస్వామి, పోశాల పద్మ, సోమిశెట్టి ప్రవీణ్, ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్, ఎస్సై సుమన్, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ప్రకాశ్, ప్రావీణ్య, తదితరులు

‘ఉద్యమకారులను ఏకం చేస్తాం’

కేయూ క్యాంపస్: ఆనాటి తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించిన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విద్యార్థి ఉద్యమకారులను ఏకం చేస్తామని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమకారుల జేఏసీ నిర్ణయించింది. విద్యార్థి ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలని, ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఓ పథకం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈమేరకు కేయూ పరిధిలోని దూరవిద్యా కేంద్రం ఆవరణలో గురువారం రాత్రి సమావేశమై విద్యార్థి ఉద్యమకారుల త్యాగాలకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదనే పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో కేయూ విద్యార్థి ఉద్యమకారుల జేఏసీ బాధ్యులు డాక్టర్ సాదు రాజేష్, డాక్టర్ వీరేందర్, డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ ఫిరోజ్‌పాషా, డాక్టర్ మంద వీరస్వామి, కొమురయ్య, విజయ్‌కన్నా, గుగులోతు దేవోజీనాయక్, మాచర్ల శరత్‌చంద్ర, సునీల్ నాయక్, సూత్రపు అనిల్, అరూరి రంజిత్, కిరణ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

కేయూ క్యాంపస్: కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు క్యాంపస్‌లోని పరిపాలన భవనం వద్ద బతుకమ్మలతో గురువారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ డాక్టర్ కరుణాకర్‌రావు, కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రణీత, సునీత, రాజేశ్వరి, వందన, శ్రీలత, రమాదేవి, సరిత, రేఖ, సుస్మిత, రుమలా, సాదు రాజేష్, సతీష్, చిర్ర రాజు, వెంకట గోపినాథ్, ఫిరోజ్‌పాషా, మామిడి లింగయ్య, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, జితేందర్, కనకయ్య, బ్రహ్మం, కొమురయ్య, సాంబశివరావు, సిద్ధార్థ పాల్గొన్నారు.

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని 13 యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కేయూ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ (కుక్టా) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు క్యాంపస్‌లోని పరిపాలన భవనం వద్ద ధర్నా నిర్వహించారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, కుక్టా జేఏసీ బాధ్యులు చందులాల్, అనిల్‌కుమార్, నాగయ్య, మధుకర్‌రావు, గడ్డం కృష్ణ, విజయకుమార్, చంద్రశేఖర్, కల్పన, చీకటి శ్రీనివాస్, సతీష్‌కుమార్, రమేష్, స్వప్న, సంతోష్, శ్రీధర్‌కుమార్, వందన, శ్రీలత, రూమేన, రేఖ, సౌజన్య పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఆదర్శం



నివాళులర్పిస్తున్న మంత్రి, తదితరులు

కాజీపేట అర్బన్: తెలంగాణ సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఆదర్శమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా హనుమకొండ హంటర్ రోడ్డులోని బీసీ నేత హాస్టల్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి గురువారం పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, అరూరి రమేష్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట

హసన్‌పర్తి: వైద్య రంగానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. హసన్‌పర్తి ఉన్నత శ్రేణి ఆస్పత్రిలో ఫిజియోథెరపీ సెంటర్, మానసిక చికిత్సాలయ కేంద్రాన్ని ఎమ్మెల్యే రమేష్ గురువారం ప్రారంభించారు. అనంతర జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి జిల్లాకు కనీసం ఒక మెడికల్ కళాశాల చొప్పున ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఓరుగల్లులో కొత్తగా మూడు మెడికల్ కళాశాలలు ఏర్పాటు అయినట్లు వివరించారు. అలాగే, త్వరలో సూపర్ స్పెషాలిటీ ఆస్పతి సేవలు కూడా అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునీత, జెడ్పీటీసీ సభ్యురాలు రేణుకుంట్ల సునీత, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మదన్‌మోహన్, డాక్టర్ వాణిశ్రీ, ఉమాశ్రీ, డాక్టర్ క్రాంతి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీసం సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

గోవులను అక్రమ రవాణా చేస్తే చర్యలు



మాట్లాడుతున్న ఏసీపీ కిరణ్‌కుమార్

వరంగల్ క్రైం: గోవుల అక్రమ రవాణా, మాంసం విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మాంసం విక్రయదారులను ఏసీపీ కిరణ్‌కుమార్ హెచ్చరించారు. హనుమకొండ పోలీస్‌స్టేషన్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి మాంసం విక్రయదారులతో ఏసీపీ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణా, గోవులను హత్య చేసి మాంసం విక్రయాలు చేపట్టవద్దని అన్నారు. ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్ వద్ద నుంచి సంబంధింత సర్టిఫైడ్ చేసిన మాంసం మాత్రమే విక్రయించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హనుమకొండ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఆర్‌టీఓ వేణు, సీఎంహెచ్ఓ రాజేష్, వీఓ గోపాల్‌రావు, జీడబ్ల్యూఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్, గోట్ వెటర్నరీ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేసీఆర్ సర్కార్‌ను ఆశీర్వదించాలి

హన్మకొండ: సీఎం కేసీఆర్ సర్కార్‌ను మరోసారి ఆశీర్వదించాలని భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ కోరారు. తెలంగాణ దశాబ్ది అవతరణ ఉత్సవాలను పురస్కరించుకుని హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలో గురువారం జరిగిన కార్యక్రమంలో 58వ డివిజన్‌కు చెందిన తెలంగాణ కోసం పోరాడిన వివిధ వర్గాలు, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములవుతున్న వారిని సన్మానించారు. రాష్ట్రసాధన కోసం ఉద్యమ నాయకుడు కేసీఆర్ వ్యూహాత్మక రాజకీయ పోరాటం చేసిన ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని గుర్తుచేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతున్న ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను మరోసారి గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో 58వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్మడి లోహిత, బీఆర్ఎస్ నాయకులు ఇమ్మడి రాజు, ఆకుల మధుకర్, కత్తుల రవి, చంద్రమౌళి, జున్ను విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వడ్డేపల్లి ఆరోగ్య కేంద్రం వైద్యురాలు మాలిని, వైద్య సిబ్బందిని సన్మానిస్తున్న విజయ్‌భాస్కర్, లోహిత

క్రైం కార్నర్

రైలుకింద పడి యువకుడి ఆత్మహత్య

కాశిబుగ్గ: చింతలపల్లి – వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్య వంచనగిరి రైల్వే గేటు సమీపంలో ఆఫ్‌లైన్‌లో ఓ గుర్తుతెలియని యువకుడు గూడ్స్ రైలుకింద పడి గురువారం ఆత్మహత్య చేసుకున్నట్లు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ తెలిపారు. 20 – 25 ఏళ్ల వయస్సు గల వ్యక్తి మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరినట్లు పేర్కొన్నారు. కాగా, మృతుడు వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం రాగంపేట గ్రామానికి చెందిన వ్యక్తిగా తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వివరాలకు వరంగల్ జీఆర్పీ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

తప్పిపోయిన బాలుడి అప్పగింత

ఖిలా వరంగల్: వరంగల్ ఎస్ఆర్ఆర్‌తోటకు చెందిన నర్సింహ అనే ఆరేళ్ల బాలుడు గురువారం మధ్యాహ్నం తప్పిపోయాడు. స్కూల్‌కు వెళ్లిన బాలుడు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన తండ్రి బాలాజీ.. మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ నేతృత్వంలో ముగ్గురు ఎస్సైలు, 10మంది కానిస్టేబుళ్ల బృందాలు వీడిపోయి బాలుడి ఆచూకీ కోసం గాలింపు ప్రారంభించారు. స్నేహితుడి ఇంటికి వెళ్లి నడుచుకుంటూ వస్తుండగా నర్సింహను పోలీసులు గుర్తించారు. గంట వ్యవధిలోనే బాలుడి ఆచూకీ కనిపెట్టి తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడి ఆచూకీ కనిపెట్టిన ఎస్సైలు సాంబయ్య, సుమన్, కుమార్, సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అభినందించారు.

పోగొట్టుకున్న ఫోన్ల అప్పగింత

రామన్నపేట: వరంగల్ మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్తవాడకు చెందిన నంబి శైలజ, ప్రభాకర్ మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నారు. ఈమేరకు ఆ ఫోన్లను ట్రాప్ చేసి గురువారం గుర్తించి బాధితులకు తిరిగి అప్పగించినట్లు మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో నలుగురికి జరిమానా

కాజీపేట: మద్యం తాగి వాహనాలు నడుపుతూ కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన నలుగురిలో ఒకరికి రెండు రోజుల పాటు జైలుశిక్ష, మరో ముగ్గురికి రూ.6,600ల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి కె.విద్యాసాగర్ తీర్పునిచ్చినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.

కాంగ్రెస్ వివాదాస్పద ఫ్లెక్సీల తొలగింపు

కాజీపేట: సీఎం కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కాజీపేట చౌరస్తాలో డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది గురువారం తొలగించారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణ పేరుతో కేసీఆర్ ఫొటోకు పది తలలు పెట్టి ఫ్లెక్సీలను ముద్రించారు. వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ అధికారులతో బీఆర్ఎస్ నాయకులు వాగ్వివాదానికి దిగారు. ఈ క్రమంలో ఘర్షణ వాతావరణం నెలకొనగా, పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలకు సర్దిచెప్పారు.



ఇంటింటికీ బీజేపీ సంక్షేమ పథకాలు



కరపత్రం పంపిణీ చేస్తున్న రావు పద్మ



పథకాలను వివరిస్తున్న ప్రదీప్‌రావు, తదితరులు

కాజీపేట అర్బన్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఇంటింటికి అందజేయడమే లక్ష్యంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ తెలిపారు. ఈమేరకు 31వ డివిజన్ పరిధిలోని నందిహిల్స్, దీన్‌దయాల్‌నగర్‌లోని ఇంటింటికి వెళ్లి ప్రధాని మోదీ 9ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రావు అమరేందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి

కాశిబుగ్గ: బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని 19వ డివిజన్ గాంధీనగర్‌లో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పులిచేరి ఉపేందర్, మంతెన అమరీష్, ఎరుకుల రఘునారెడ్డి, రత్నం కృష్ణ కిషోర్, ప్రకాష్, మహేష్, శ్రీనివాస్, నైనేష్ గౌడ్, సురేందర్, క్రాంతి, కిషన్, కృష్ణ పాల్గొన్నారు.

పార్టీని ఆదరించాలి

హన్మకొండ: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీజేపీని ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మార్తినేని ధర్మారావు కోరారు. వడ్డేపల్లిలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జన్ను మధు ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు ఇమ్మడి సుమంత్, నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ఇంటింటికి తీసుకుపోవాలి

వరంగల్: ప్రధాని మోదీ 9ఏళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలు, నాయకులకు మహాజన సంపర్క్ అభియాన్ ప్రోగ్రాం వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ బాకం హరిశంకర్ సూచించారు. 21వ డివిజన్‌లోని గురువారం ప్రజలను కలిసి కేంద్ర పథకాలను వివరించి కరపత్రాలను అందించారు.

తూర్పులో బీజేపీ ఇంటింటి ప్రచారం

కరీమాబాద్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 40వ డివిజన్ బొడ్రాయి ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చిన్నారావు, దీన్‌దయాల్, శ్రీనివాస్, నాగరాజు, శ్యామ్, శ్రీను, కోటస్వామి, రాజు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు. అలాగే, 43వ డివిజన్ గణేష్‌నగర్‌లో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్‌కుమార్, సాంబయ్య, రాములు, సుధాకర్, అనిల్, నాగరాజు, తరుణ్, విష్ణు, శ్రీకాంత్, అరుణ్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

హసన్‌పర్తి: 66వ డివిజన్ హసన్‌పర్తిలో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, నాయకులు పాల్గొన్నారు.

ఉత్సవాల పేరిట ప్రజాధనం వృథా

హన్మకొండ అర్బన్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా ప్రజాధనాన్ని వృథా చేస్తోందని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి విమర్శించారు. ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు హనుమకొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. అనంతరం తహసీల్దార్ గనిపాక రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని వినియోగిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం తన సొంత ప్రచారం చేసుకుంటోందని ఎద్దేవాచేశారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కట్ల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు, నాయకులు గుర్రపు కోటేశ్వర్, కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జంగా

సంక్షిప్తంగా

29న బక్రీద్ పర్వదినం



సమావేశంలో మాట్లాడుతున్న జబ్బార్

ఖిలా వరంగల్: ఈనెల 29న బక్రీద్ పర్వదినం సందర్భంగా ఉదయం 8.30గంటలకు సామూహిక ప్రార్థనలు ఉంటాయని ఈద్గా అధ్యక్షుడు ఎంఏ.జబ్బార్ తెలిపారు. వరంగల్ ఫోర్ట్ రోడ్డు ఖిలా వరంగల్ పెట్రోల్‌బంక్ జంక్షన్‌లోని ఈద్గా మసీదు ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మత గురువు మౌలానా అఫీజ్ మహ్మద్ నోమాన్ రజా ఆధ్వర్యంలో సామూహిక ప్రార్థనలు జరుగుతాయని తెలిపారు. మత పెద్దలు, ముస్లింలు భారీగా తరలిరావాలని కోరారు. సమావేశంలో అలీయొద్దీన్ సంజరీ, ఎండీ.చాంద్ పాషా, హుస్సైన్ అలీబేగ్, తాహేర్, యాకూబ్, ముఖ్దుం హైమద్ తదితరుల పాల్గొన్నారు.

నేడు బాలవికాసలో వితంతువుల దినోత్సవం

కాజీపేట రూరల్: అంతర్జాతీయ వితంతువుల దినోత్సవ వేడుకలను కాజీపేట ఫాతిమానగర్ బాలవికాస ట్రైనింగ్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించనున్నట్లు బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 20గ్రామాల నుంచి 600మంది వితంతువులు కార్యక్రమానికి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. వితంతుల పట్ల వివక్షను రూపుమాపేందుకు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ముఖ్యఅతిథులుగా ములుగు ఎమ్మెల్యే సీతక్క, రైతుబంధు సమితి హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ లలితాయాదవ్, బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ములుగు జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ ప్రేమలత, వరంగల్ క్రైమ్ బ్రాంచ్ సీఐ జనార్దన్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

కాజీపేట రూరల్: ఓటు బ్యాంకు రాజకీయాల కోసం నూతన పింఛన్ విధానంలో స్వల్ప మార్పులు తీసుకొచ్చి పాత పింఛన్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం కనుమరుగు చేయాలని చూస్తోందని కాజీపేట రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ లోకోరన్నింగ్ బ్రాంచీ వర్కింగ్ చైర్మన్ పాక రాజ్‌కుమార్ ఆరోపించారు. పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలన్నారు.